## S.S.C. EXAMINATIONS - SECOND LANGUAGE (Telugu)

# BLUE PRINT FOR MODEL PAPER - 2025-26

**Subject :** TELUGU **Max. Marks :** 100 **Time :** 3 hrs. 15 min
(First Language)

---

### I. విద్యా ప్రమాణాలు - భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 35 | 35% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 50 | 50% |
| 3. | భాషాంశాలు | 15 | 15% |
| | **మొత్తం** | **100** | **100%** |

### II. ప్రశ్నానురూప భారత్వ పట్టిక

| క్ర.సం. | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 4 | 34 | 34% |
| 2. | లఘు ప్రశ్నలు | 4 | 16 | 16% |
| 3. | అతిలఘు ప్రశ్నలు | 35 | 35 | 35% |
| 4. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 15 | 15 | 15% |
| | **మొత్తం** | **58** | **100** | **100%** |

### III. సబ్జెక్టుల ఆధారంగా భారత్వ పట్టిక

| క్ర.సం. | పాఠ్యాంశాలు/విషయాలు | లక్ష్యాత్మక ప్రశ్నలు | లఘు ప్రశ్నలు | అతిలఘు ప్రశ్నలు | వ్యాసాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. | పద్యభాగం | – | 1(4) | 3(5) | 1(8) | 4 |
| 2. | గద్యభాగం | – | 2(4) | 4(5) | 1(8) | 6 |
| 3. | ఉపవాచకం | – | 1(4) | – | – | 1 |
| 4. | భాషాంశాలు | 15 | – | – | – | 2 |
| 5 | – | – | – | – | | 15 |
| | – | – | – | – | 1(10) | 1 |
| 6 | – | – | – | – | 1(10) | 1 |
| | **మొత్తం** | **15** | **4(16)** | **7(35)** | **34** | **30** |

---

## IV. ప్రశ్నల కఠినస్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | కఠినం | 30 | 30% |
| 2. | సాధారణం | 40 | 40% |
| 3. | సులభం | 30 | 30% |
| | **మొత్తం** | **100** | **100%** |

## V. 10వ తరగతి - ద్వితీయభాష - తెలుగు నిర్ధిష్ట ప్రశ్న పత్ర ప్రణాళిక : 2025-26

| క్ర.సం. | పాఠ్యాంశాలు | అవగాహన- ప్రతిస్పందన | | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత | | | | భాషాంశాలు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వ్యాస | లక్ష్య | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య |
| 1. | పరిచిత పద్యం | - | - | 2(5) | - | 1(8) | 1(4) | 2(5) | - | - | - | - | 1(8) | 1(4) | 2(5) | - |
| 2. | పరిచిత గద్యం | - | - | 3(5) | - | 1(8) | 2(4) | 3(5) | - | - | - | - | 1(8) | 2(4) | 2(5) | - |
| 3. | అపరిచిత పద్యం | - | - | 1(5) | - | - | - | 1(5) | - | - | - | - | - | - | 1(5) | - |
| 4. | అపరిచిత గద్యం | - | - | 1(5) | - | - | - | 1(5) | - | - | - | - | - | - | 1(5) | - |
| 5. | ఉపవాచకం | - | - | - | - | - | 1(4) | - | - | - | - | - | - | 1(4) | - | - |
| 6. | లేఖారచనలు | - | - | - | - | 1(8) | - | - | - | - | - | - | 1(8) | - | - | - |
| 7. | వ్యాసాలు | - | - | - | - | 1(10) | - | - | - | - | - | - | 1(10) | - | - | - |
| 8. | భాషాంశాలు | - | - | - | - | - | - | - | - | - | - | 15 | - | - | - | 15 |
| | **మొత్తం** | - | - | **35** | - | **34** | **16** | **35** | - | - | - | **15** | **34** | **16** | **35** | **15** |
| | | | | **35** | | | **50** | | | | | **15** | **100** | | | |

# VI. ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు ద్వితీయ భాష

| క్ర.సం. | ప్ర.సం. | ప్రశ్నల విశ్లేషణ | మార్కులు |
|---|---|---|---|
| **1.** | 1,3,4,5 | గద్యభాగం నుండి ఒక పేరాగ్రాఫ్ ఇవ్వబడుతుంది. మొదటిది "అ" ప్రశ్నగా ఇవ్వబడుతుంది. విద్యార్థులు ప్రశ్నను అర్థం చేసుకొని జవాబును పూర్తి వాక్యంలో వ్రాయవలసి ఉంటుంది. ఈ ప్రశ్నకు మార్కులు కేటాయించడం జరిగినది. మొదటి "అ" ప్రశ్నకు 2 మార్కులు మిగిలిన 3 ప్రశ్నలకు ఒక్కొక్క మార్కు. ఆ, ఇ, ఈ అనే మూడు ప్రశ్నలుగా ఇవ్వబడతాయి. ఈ మూడు బహుళైచ్ఛిక ప్రశ్నల రూపంలో ఉంటాయి. వీటికి కేటాయించిన మార్కులు ఒక్కొక్కదానికి ఒక్కొక్క మార్కు మొత్తం (2 + 3 = 5) | 20 |
| 2. | 2,5,7 | పద్యభాగం నుండి ఒక పేరాగ్రాఫ్ ఇవ్వబడుతుంది. మొదటిది "అ" ప్రశ్నగా ఇవ్వబడుతుంది. విద్యార్థులు ఈ ప్రశ్నను అర్థం చేసుకొని జవాబును పూర్తి వాక్యంలో వ్రాయవలసి ఉంటుంది. ఈ ప్రశ్నకు మార్కులు కేటాయించడం జరిగినది. మొదటి "అ" ప్రశ్నకు 2 మార్కులు మిగిలిన మూడు ప్రశ్నలకు ఒక్కొక్క మార్కు. ఆ, ఇ, ఈ అనే మూడు ప్రశ్నలుగా ఇవ్వబడుతాయి. ఈ మూడు బహుళైచ్ఛిక ప్రశ్నలరూపంలో ఉంటాయి. వీటికి కేటాయించిన మార్కులు ఒక్కొక్కదానికి ఒక్కొక్క మార్కు మొ॥ (2 + 3 + 5) | 15 |
| 3. | 8-11 | పద్య, గద్య, ఉపవాచకముల నుండి లఘు ప్రశ్నలు ఇవ్వబడుతాయి. పద్యభాగం నుండి ప్రశ్న-1, గద్యభాగం నుండి ప్రశ్నలు-2, ఉపవాచకం నుండి 1 ఇవ్వబడుతాయి. మొత్తం 4 ప్రశ్నలు. ప్రతీ ప్రశ్నకు ఒకటి అదనముగా ఇవ్వబడుతుంది. ఉపవాచకం-1 మొత్తం 4 ప్రశ్నలు, ప్రతీ ప్రశ్నకు ఒకటి అదనముగా ఇవ్వబడుతుంది. | 16 |
| 4. | 12 | పద్యభాగం నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు ఇస్తారు. వాటిలో ఒకదానికి వ్యాసరూప సమాధానం రాయాలి. | 8 |
| 5 | 13 | గద్యభాగం నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు ఇస్తారు. వాటిలో ఒకదానికి వ్యాసరూప సమాధానం రాయాలి. | 8 |
| 6. | 14 | సృజనాత్మక ప్రశ్నలలో భాగంగా రెండు లేఖలు ఇస్తారు. వాటిలో ఒకదానికి జవాబు రాయాలి. | 8 |
| 7. | 15 | సృజనాత్మకత ప్రశ్నలలో భాగంగా రెండు వ్యాసాలు ఇస్తారు. వాటిలో ఒకదానికి జవాబు రాయాలి. (వ్యాసాలు గాని, లేఖలు గాని, కరపత్రాలు గాని, ప్రకటనలు గాని ఇవ్వడం జరుగుతుంది.) | 10 |
| 8. | 16 | భాషాంశాలు-వ్యాకరణాంశాలు, అర్థాలు, కాలాలు, వాక్యభేదాలు, పర్యాయపదాలు-ప్రకృతి-వికృతులు, భాషాభాగాలు, వచనాలు, పురుషలు, వ్యుత్పత్త్యర్థక పదాలు, అలంకారములు, ఛందస్సు మొ॥వి. | 15 |

**09 T**

# TELUGU (SECOND LANGUAGE)

## తెలుగు (ద్వితీయ భాష)

## మాదిరి ప్రశ్నపత్రము-1 : 2025-26

**సమయం : 3 గం. 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

సూచనలు :

1. *ప్రశ్న పత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి.*
2. *ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥ సమయం కేటాయించబడింది.*
3. *అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రం [Main Answer Book] లోనే రాయాలి.*
4. *సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.*

### విభాగము-I

**1. ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మార్కులు**

జానపదులు సారస్వతములోనే కాక వారి నృత్య సంగీతాలలో కూడా ప్రత్యేకత, విశిష్టత కనిపిస్తున్నవి. అలంకార శాస్త్రాలు, లక్షణ గ్రంథాలు నిర్ణయించిన ప్రమాణాలకు పట్టుపడని వారి సాహిత్యము వలెనే, వారి నృత్య సంగీతాలు గూడ లాక్షణిక గ్రంథాలకు అతీతమైయున్నవి, భరతుడు తన నాట్యశాస్త్రములో ఈ జానపదుల నృత్యాన్ని గూర్చి కొంత ప్రస్తావించినప్పటికిని తరువాత, అలంకారికులు వాని ఉనికినే గమనించినట్లు కానరాదు. జానపదుల సారస్వతములో మనదేశ సంస్కృతి ప్రతిబింబించినట్లే వారి నృత్య సంగీతాలలో కూడా మన దేశీయ సాంప్రదాయాలు ప్రతిఫలించుతున్నవి. జానపదుల రుచులను, అభిరుచులను తెలియజేసే అద్దం వంటివి ఈ నృత్య సంగీతాలని నిస్సందేహంగా చెప్పవచ్చును. సారంగపాణి పదాలవంటివి జానపద వాఙ్మయానికి, నృత్య సంగీతాలకు గూడ ఆటపట్టులై ఉన్నవి. జానపద వాఙ్మయంలో వలెనే, నృత్య సంగీతాలలో కూడా భారత, భాగవత రామాయణాల ప్రభావము ప్రముఖంగా కనిపిస్తుంది. పురాణ గాథల పరిచయము అడుగడుగునా తొంగి చూస్తూంటుంది.

ప్రశ్నలు :

అ) నాట్య శాస్త్రాన్ని రచించినది ఎవరు ? **2 మా**

ఆ) నృత్య సంగీతాలలో వేటి ప్రభావం ప్రముఖంగా కనిపిస్తుంది ! **1 మా**

ఎ) భారత, భాగవత ప్రభావం　　బి) కవితలు

సి) ఆచారవ్యవహారాలు　　డి) రచనలు

ఇ) జానపద వాఙ్మయానికి, నృత్య సంగీతానికి ఏవి ఆట పట్టువులు ? **1 మా**

ఎ) లలిత కళలు　　బి) సారంగపాణి పదాలు

సి) ఆటలు　　డి) చిత్రకళలు

ఈ) వేటి పరిచయం అడుగడుగునా తొంగి చూస్తుంటుంది ! **1 మా**

ఎ) పురాణ గాథలు　　బి) పొడుపు కథలు

సి) ఆటపాటలు　　డి) ఏవీ కావు

**2. ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 మార్కులు**

అతిథి జనంబుల భక్తిన్

సతతముఁ బూజించి యుచితసత్కారము లు

న్నతి నడుపు సజ్జనులు శా

శ్వతకీర్తులు ధరిణిఁ బడయఁ జాలుదు రనఘా !

**ప్రశ్నలు :**

అ) ఎవరిని భక్తితో పూజించాలి ? **2 మా**

ఆ) సజ్జనులు దేని మీద శాశ్వత కీర్తి పొందుతారు ? **1 మా**

ఎ) భూమి మీద బి) ఆకాశం మీద సి) స్వర్గం మీద డి) గగనం మీద

ఇ) "సజ్జనులు" వ్యతిరేకపదం ఏది ? **1 మా**

ఎ) దుర్జనులు బి) పాపులు సి) లోభులు డి) కష్టాలు

ఈ) ఈ పద్యంలోని సంబోధనా వాచక పదం ఏది ? **1 మా**

ఎ) తినగ బి) అనఘా సి) రనఘా డి) శనగ

**3. ఈ క్రింది పేరా చదివి, ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.** **5 మార్కులు**

జీవితం అశాశ్వతం అంటే ఈ ప్రాణం శాశ్వతం కాదని అర్థం. ఇది ఎప్పుడు ఉంటుందో, ఎంతకాలం ఉంటుందో, ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలియదు. కీర్తి అంటే మంచి పేరు. ఈ లోకంలో మనం చేసిన మంచి పనులే మన పేరును అంటే కీర్తిని నిలబడతాయి. కాబట్టి జీవించినంతకాలం మంచిగా జీవించాలి. మంచి పనులు చేసే వారి కీర్తిని గురించి వారు జీవించి ఉండగానే కాదు మరణించిన తరువాత కూడా చెప్పుకుంటారు. అందుకే కీర్తి శాశ్వతమైనది.

**ప్రశ్నలు :**

అ) అశాశ్వతం అనే పదానికి వ్యతిరేకపదం రాయండి. **2 మా**

ఆ) "మూర్ఖుడు" అనే పదానికి బహువచన రూపం రాయండి. **1 మా**

ఎ) మూర్ఖులు బి) మూర్ఖ సి) ముచ్చట డి) మూర

ఇ) "సత్కర్మ" – ఇది ఏ సమాసము ? **1 మా**

ఎ) తత్పురుష బి) విశేషణ పూర్వపద కర్మధారయ

సి) ద్వంద్వ డి) రూపక

ఈ) ఎందుకు + అంటే – దీనిని కలిపి రాయండి. **1 మా**

ఎ) ఎందుకంటే బి) ఎందుకంట సి) ఎందుకు డి) ఎందరికి

**4. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 5 మార్కులు**

రంగన్న వయసు 60 సం॥లు. అతనికి ఒక్కటే కూతురు. వయస్సు పైబడడంతో కూతురు పంచనే బ్రతుకుతున్నాడు. పొట్టకూటి కోసం పని వెతుక్కుంటూ ఒక పెద్దమనిషి దగ్గరకు వెళ్ళాడు. ఆ పెద్దమనిషి తాత ముసలి ఆకారం చూసి పనిలేదని చెప్పినా అతని కళ్ళలోని ఆత్మవిశ్వాసాన్ని చూసి పెరటిలో పూల మొక్కలు పెంచే పనికి కుదుర్చుకున్నాడు. తాత పెరటిని చదును చేసి, దున్ని, గోతులు తవ్వి పూల మొక్కలు నాటాడు. రోజూ ఆ మొక్కలకు నీరుపోస్తూ ఉండేవాడు. తెల్లవారక ముందు పనికి వచ్చి చీకటిపడ్డాక ఇంటికి వెళ్ళేవాడు. మధ్యాహ్నం యజమాని పోసే గంజి నీళ్ళతో కాలం గడిపేవాడు. పూలమొక్కలు ఏపుగా పెరిగి, దండిగా పూలు పూచాయి. తాత వాటిని గంపలోకి కోసుకుని బజారుకు వెళ్ళి పూలు అమ్మి డబ్బు తెచ్చి యజమానికి ఇచ్చేవాడు. యజమాని ఎంచక్కా ఆ సొమ్ము జేబులో వేసుకొనేవాడు. చివరకు తాత శ్రమ దోపిడికి గురియై నిరాదరణ వల్ల చనిపోయాడు.

**ప్రశ్నలు :**

అ) పై గద్యం నందు శ్రమ దోపిడీకి గురిచేసింది ఎవరు ? **2 మా**

ఆ) పెద్దమనిషి తాతకు ఎందుకు పని ఇవ్వనన్నాడు ! **1 మా**

అ) ఆత్మవిశ్వాసం ఉందని    ఆ) ముసలి ఆకారం చూసి

ఇ) కూతురుందని    ఈ) పనిలేదని

ఇ) శ్రమ దోపిడీ అంటే ఏమిటి ? **1 మా**

అ) పనికి తగ్గ ఫలితం ఇవ్వడం    ఆ) పనికి తగ్గఫలితం ఇవ్వకపోవడం

ఇ) పని కల్పించడం    ఈ) పని కల్పించకపోవడం

ఈ) తాత మరణానికి కారణం ఏమిటి ? **1 మా**

అ) నిరాదరణ    ఆ) పని తక్కువవ్వడం

ఇ) గంజినీళ్ళు పోయడం    ఈ) నీరులేక

**5. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 మార్కులు**

ఏఱకు మీ కసుగాయలు
దూఱకు మీ బంధుజనుల దోషము సుమ్మీ !
పాఱకుమీ రణమందున
మీఱకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ !

**ప్రశ్నలు :**

అ) కసుగాయలు అనగా ఏమిటి ? **2 మా**

ఆ) పై పద్యం ఆధారంగా ఎవరిని దూషించడం తప్పు ! **1 మా**

ఎ) బంధువులను    బి) స్నేహితులను    సి) శత్రువులను    డి) దొంగలను

ఇ) ఈ పద్యం ఏ శతకంలోనిది ? **1 మా**

ఎ) వేమన శతకం బి) సుమతీ శతకం సి) భాస్కర శతకం డి) కుమార శతకం

ఈ) ఎవరి మాట అతిక్రమించకూడదు ? **1 మా**

ఎ) సైనికులు బి) స్నేహితులు సి) ద్రోహులు డి) గురువులు

**6. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 5 మార్కులు**

ఆధునిక కాలంలో భారతాన్ని రచించిన వాళ్ళు ఎందరో ఉన్నారు. వారిలో ఉషశ్రీ ప్రత్యేక కోవకు చెందినవాడు. కథ చెప్పటంలో ఆయన బాణీ వేరు. ఉషశ్రీ గారు రచించిన భారతం ఆకాశవాణిలో ధారావాహికంగా ప్రసారములు అశేష పాఠకుల ఆదరణను చూరగొన్నది. ఉషశ్రీ గారి పూర్తిపేరు పురాణపండ సూర్య ప్రకాశ దీక్షితులు. ఈయన తూర్పుగోదావరి జిల్లా ఆలమూరులో జన్మించారు. రామాయణ, భారత భాగవతాలను వచనంలో రచించారు. ప్రవచనాలు చేశారు.

**ప్రశ్నలు :**

అ) ఉషశ్రీ గారి పూర్తి పేరు ................

ఆ) ఉషశ్రీ గారి జన్మించిన ఊరు ................

ఇ) ఉషశ్రీ గారు వచనంలోకి మార్చిన కథలు ................

ఈ) ఆకాశవాణిలో ధారావాహికంగా ప్రసారము చేసినవారి పేరు ................

ఉ) ఉషశ్రీ గారు ఏ వచనాలు చెప్పేవారు ?

**7. క్రింది వాక్యాలు ఆధారంగా కవి పరిచయాన్ని నిర్మించండి. 5 మార్కులు**

అ) పోతన ఏ శతాబ్దానికి చెందిన కవి ?

ఆ) పోతన ఏ శతకం రచించినారు ?

ఇ) పోతన ఏ దండకం రాశాడు ?

ఈ) పోతన ఏ దండకంలో సిద్ధహస్తుడు ?

ఉ) ఒక చేతి హలం ఒక చేత కలం పట్టిన కవి.

(లేదా)

అ) తరిగొండ వెంగమాంబ ఏ శతాబ్దానికి చెందిన కవయిత్రి ?

ఆ) తరిగొండ వెంగమాంబ ఎవరి భక్తురాలు ?

ఇ) తరిగొండ వెంగమాంబ ఏ స్వామికి తన గ్రంథాలు అర్పించింది ?

ఈ) తరిగొండ వెంగమాంబ రచించిన శతకం పేరేమిటి ?

ఉ) సంప్రదాయ కుటుంబానికి చెందిన కవయిత్రి ఎవరు ?

## విభాగము-II

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **4 × 4 = 16 మా.**

8. మాట తిరుగులేని వారు ఎవరు ? ఎందుకట్లా అంటారు ?

(లేదా)

తల్లి దైవంతో సమానం. దీన్ని మీరెలా సమర్థిస్తారు ?

9. కన్నన్ స్థానంలో నువ్వుంటే ఏం చేస్తావు ?

(లేదా)

క్రయపత్రం అంటే ఏమిటి ? దానిని మీరు ఏయే సందర్భాల్లో ఉపయోగిస్తారు ?

10. రాయబారం అంటే ఏమిటి ? యుద్ధ నివారణ కోసం రాయబారిగా వెళ్ళేవారికి ఉండవలసిన లక్షణాలు ఏవి ?

(లేదా)

క్రయపత్రం అంటే ఏమిటి ? ఏ సందర్భాల్లో దానిని ఉపయోగిస్తారు ?

11. బుద్ధుని బోధనలు రాయండి.

(లేదా)

ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి సినీ జీవితం గురించి రాయండి.

## విభాగము-III

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానము వ్రాయండి.**

**1 × 8 = 8 మా.**

12. శాశ్వత కీర్తి గలవారని ఎవరిని అంటారు ? ఎందువల్ల ? కారణాలు రాయండి.

**(లేదా)**

“మనిషీ ! మనిషీ !” పాఠ్య సారాంశం రాయండి.

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానము వ్రాయండి.**

**1 × 8 = 8 మా.**

13. రాతి బసవన్న ఎవరు ? అతని గురించి రాయండి.

**(లేదా)**

మూగజీవాల మీద ఎందుకు ప్రేమ చూపించాలి ?

## విభాగము-IV

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానము వ్రాయండి.**

**1 × 8 = 8 మా.**

14. వరకట్న దురాచారాల నిర్మూలన కోరుతూ ప్రజలలో ఆలోచనలు రేకెత్తించి చైతన్యపరిచేలా మిత్రునకు లేఖ రాయండి.

**(లేదా)**

ఆటల ప్రయోజనం గురించి మిత్రునికి లేఖ రాయండి.

15. నిత్య జీవితంలో సెల్‌ఫోన్ వాడకం వల్ల లాభనష్టాలు ఏమిటి ? **10 మా.**

**(లేదా)**

వార్తా పత్రికలు అనే విషయంపై ఒక వ్యాసం రాయండి.

## విభాగము-V

**ఈ కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి.** **15 × 1 = 15 మా**

16) ఇనుడు ఉదయించాడు. (గీత గీసిన పదము యొక్క అర్థాన్ని ఇచ్చిన పదాలలో గుర్తించి వ్రాయండి)

అ) సూర్యుడు ఆ) సోముడు ఇ) గురువు

17) అమ్మ అన్నం వండింది. (ఈ వాక్యం ఏ కాలానికి చెందినదో గుర్తించి వ్రాయండి)

అ) భూతకాలం ఆ) వర్తమానకాలం ఇ) భవిష్యత్కాలం

18) తరగతి గదిలో అల్లరి చేయవద్దు (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే సామాన్య వాక్యమో గుర్తించి వ్రాయండి)

అ) తద్ధర్మార్థక వాక్యం ఆ) ప్రార్థనార్థక వాక్యం ఇ) నిషేధార్థక వాక్యం

19) చెట్టును మనం రక్షించాలి. (గీత గీసిన పదానికి ఈ కింది వానిలో సరిపోయే పర్యాయ పదాన్ని గుర్తించి వ్రాయండి)

అ) తరువు ఆ) చెరువు ఇ) కరువు

20) ధర్మం గెలవాలి. (గీత గీసిన పదానికి కింద ఇచ్చిన పదాలలో వికృతం పదం గుర్తించి వ్రాయండి)

అ) దమ్మం ఆ) దెమ్మం ఇ) దొమ్మం

21) అందరు భాష నేర్వాలి (గీతగీసిన పదానికి కింద ఇచ్చిన పదాలలో ప్రకృతి పదాన్ని గుర్తించి వ్రాయండి)

అ) బస ఆ) బాస ఇ) భోస

22) లత బట్టలు ఉతికింది. (ఈ వాక్యంలోని నామవాచక పదాన్ని గుర్తించి వ్రాయండి)

అ) బట్టలు ఆ) లత ఇ) ఉతికింది

23) పిల్లి ఎలుకను తింటుంది. (గీత గీసిన పదానికి బహువచన రూపాన్ని గుర్తించి వ్రాయండి)

అ) ఎలుకలు ఆ) పిల్లి ఇ) తింటుంది

24) మేము పరుగెత్తగలం. (ఈ వాక్యం ఏ పురుషకు చెందినదో గుర్తించి వ్రాయండి)

అ) ప్రథమ పురుష ఆ) ఉత్తమ పురుష ఇ) మధ్యమ పురుష

25) తిథ్యాది కాల నియమం లేక ఇంటికి భోజనానికి వచ్చేవాడు. – అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని గుర్తించి వ్రాయండి)

అ) అతిథి ఆ) చుట్టాలు ఇ) బంధువులు

26) వారు వీరే వీరు రారే రాకపోరే (ఇది ఏ అలంకారానికి చెందినవో గుర్తించి రాయండి)

అ) వృత్త్యానుప్రాస ఆ) అంత్యానుప్రాస ఇ) ఛేకానుప్రాస

27) మంచి వారికి మాటే ప్రాణం. (గీత గీసిన పదానికి ఏ విభక్తి ప్రత్యయం తెలుపండి)

అ) షష్ఠీ విభక్తి ఆ) ప్రథమ విభక్తి ఇ) పంచమీ విభక్తి

28) భీమార్జునులు (ఇది ఏ సమాస పదమో గుర్తించండి)

అ) ద్విగు ఆ) ద్వంద్వ ఇ) బహువ్రీహి

29) ఏ + చోట (ఈ పదాన్ని కలిపి రాయండి)

అ) ఎచ్చోట ఆ) ఏచ్చోట ఇ) ఎచ్చోటు

30) ధర్మరాజు ధర్మమును పాటిస్తాడు (గీత గీసిన పదానికి వ్యతిరేక పదం రాయండి)

అ) దరుమము ఆ) అధర్మము ఇ) దుర్మము

★ ★ ★